క్లుప్తంగా

మర్రవ్వ దేవాలయానికి నిధులు కేటాయించాలి



కథలాపూర్: భూషణరావుపేట శివారులోని ప్రాచీన మర్రవ్వ దేవాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ప్రతీ శుక్రవారం వేలాది మందులు భక్తులు ఆలయానికి వస్తారన్నారు. వారికి వసతి, సబ్ స్టేషన్ నుంచి దేవాలయం వరకు రోడ్డు మరమ్మతు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని విన్నవించారు. నాయకులు తలారి మోహన్, కూన అశోక్, అరుణ్ తదితరులున్నారు.

గంగమ్మ బోనాలకు రండి



జగిత్యాల: గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాలలో నిర్వహించే గంగమ్మ తల్లి బోనాలకు రావాలని నాయకులు ఎమ్మెల్యే సంజయ్‌ని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాజ్‌కుమార్, నాయకులు అంజయ్య, పవన్, రాజు, శంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కలిసిన మున్నూరుకాపు నాయకులు



జగిత్యాల: మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఒడ్నాల రాజశేఖర్, కార్యదర్శి చిట్ల రమణ మంగళవారం ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. మున్నూరుకాపుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. నాయకులు పాల్గొన్నారు.

ఏఎస్సై కుటుంబానికి చెక్కు అందజేత



జగిత్యాల: కోరుట్ల పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన ఏఎస్సై లోకిని రాజేందర్ కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో పోలీసు భద్రత పథకం కింద మంజూరైన రూ.8 లక్షల చెక్కును బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో సెక్షన్ సూపరింటెండెంట్ నయీమ్, జూనియర్ అసిస్టెంట్ సత్తయ్య పాల్గొన్నారు.

ఈత వనం దగ్ధం



బుగ్గారం: సిరికొండ–మద్దునూర్ గ్రామాల మధ్యనున్న ఈతవనం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధం అయింది. సుమారు 300 పైచిలుకు ఈతచెట్లు పూర్తిగా కాలిపోయినట్లు గౌడ సంఘం మండల అధ్యక్షుడు మూల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కాలిపోయిన చెట్లను నాయకులు పరిశీలించారు. కొంతమంది తమ పొలంలోని పొదలను కాల్చే క్రమంలో మంటలు అంటుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గీత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

సారంగాపూర్‌లో పశుగ్రాసం..

సారంగాపూర్: మండల కేంద్రంలోని పడమటి శివారు పంట పొలాల్లో మంగళవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని, పశుగ్రాసం దగ్ధమైంది. పలువురి రైతుల విద్యుత్ మోటార్లు, పైపులు, వైర్లు కాలిపోయాయి. కాగా, అన్నదాతలు రెండు గంటలపాటు శ్రమించి, మంటలను ఆర్పివేశారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ



పెగడపల్లి: ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ మంగళవారం ముగిసింది. మల్యాల జట్టు విన్నర్‌గా, పెగడపల్లి జట్టు రన్నరప్‌గా నిలిచాయి. టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఎస్సై రామకృష్ణ హాజరై, మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. సంఘం సభ్యులు సురేశ్, రాకేశ్, జనార్దన్‌రెడ్డి, గురుప్రసాద్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

‘రాళ్లవాగు’ కాలువ ఆధునీకరణకు సర్వే



కాలువలో సర్వే చేస్తున్న డీఈ ప్రశాంత్, ఏఈలు

కథలాపూర్: భూషణరావుపేట శివారులోని రాళ్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ ఆధునీకరణకు నీటిపారుదల శాఖ డీఈ ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే చేపట్టారు. కథలాపూర్ మండల పరిధి నుంచి కాలువను ఆధునీకరిస్తే భూషణరావుపేట, కథలాపూర్, ఊటిపెల్లి గ్రామాల భూములకు నీరందుతుందని అధికారులు తెలిపారు. ఎత్తు నుంచి దిగువకు నీరు వచ్చేలా కాలువకు మరమ్మతులు చేస్తే చివరి ఆయకట్టు వరకు నీరందించవచ్చన్నారు. రెండు, మూడు రోజుల్లో సర్వే పూర్తవుతుందని పేర్కొన్నారు. ఏఈ శ్రీనివాస్, నాయకులు గడ్డం స్వామిరెడ్డి, చిన్నారెడ్డి తదితరులున్నారు.

అదనపు ధాన్యం తూకంపై నిరసన



గొధూర్‌లో నిరసన తెలుపుతున్న రైతులు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని గొధూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన రైతు సదస్సును రైతులు బహిష్కరించి, నిరసన తెలిపారు. తిమ్మాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో గొధూర్‌లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో తరుగు పేరిట 3 కిలోల ధాన్యం అదనంగా తూకం వేస్తున్నారని ఆరోపించారు. దీనిపై చర్యలు తీసుకొని, కొనుగోళ్లు వేగవంతం చేయాలని, ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఈవో రవళికకు వినతిపత్రం అందించారు. రైతులు సురకంటి కమలాకర్ రెడ్డి, గొధూర్ మురళి, భూమన్న, ఎడపెల్లి శ్రీనివాస్, ఓంకారి లక్ష్మణ్, గంగారెడ్డి తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఒక్కచోట చేరిన పూర్వ విద్యార్థులు

కథలాపూర్: స్థానిక జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 2006–07 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి కథలాపూర్‌లోని ఓ ఫంక్షన్‌హాల్ వేదికైంది. 17 ఏళ్ల తర్వాత తమ చిన్ననాటి మిత్రులను కలవడంతో వారు భావోద్వేగానికి లోనయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తరగతి గదిలో చేసిన అల్లరిని గుర్తు చేసుకొని, నవ్వుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం అందరూ కలిసి భోజనం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సందడి సందడిగా గడిపారు.

ఫలితమివ్వని గ్యాప్ ప్లాంటేషన్

- సారంగాపూర్ బతుకమ్మ కుంటను ఆనుకొని 2 వేల మొక్కలు నాటిన అటవీశాఖ
- చాలావరకు విరిగి, ఎండిపోయిన వైనం



బతుకమ్మ కుంట ప్రాంతంలో ఎండిన, విరిగిన మొక్కలు

సారంగాపూర్: స్థానిక అటవీ ప్రాంతంలోని బతుకమ్మ కుంటను ఆనుకొని హరితహారంలో భాగంగా గతేడాది జూన్‌లో అటవీశాఖ 2 వేల మొక్కలను నాటింది. కుంట ప్రాంతం ఏడాది పొడవునా నీటితో, పచ్చిక బయళ్లతో, పచ్చని చెట్లు, వివిధ రకాల పక్షులతో ఆహ్లాదాన్ని పంచాలన్న ఉద్దేశంతో కంపా నిధులతో గ్యాప్ ప్లాంటేషన్ పేరిట అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, కలెక్టర్ యాస్మిన్‌బాషా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొత్తం 5 హెక్టార్లలో అల్లనేరేడు, పెద్దమాను, రావి, నెమలినార, సీమచింత తదితర మొక్కలు నాటించారు.

ఆంక్షలు విధించారు..

అటవీశాఖ అధికారులు మొక్కలను రక్షించేందుకు పలు ఆంక్షలు విధించారు. బతుకమ్మ కుంట వద్ద ఫొటో షూట్, షార్ట్‌ఫిల్మ్ షూటింగ్ చేసేటప్పుడు మొక్కలను తాకరాదని, వాటికి ఎలాంటి నష్టం కలిగించవద్దన్నారు. ఇందుకోసం రెండు రోజుల కోసారి కుంట ప్రాంతాన్ని సందర్శించేవారు.

నష్టం ఇలా జరిగింది..

ఏపుగా పెరుగుతున్న మొక్కల మధ్య ఫొటోలు దిగేందుకు పలువురు పోటీ పడటంతో అవి చాలావరకు విరిగిపోయాయి. పశువులు వెళ్లడం, కలప దొంగలు మొక్కల మీది నుంచి వాహనాలను పోనివ్వడం, వేసవిలో అడవిలో మంటలతో మొక్కలకు నష్టం జరిగింది. ఎండల తీవ్రతకు ఎండిపోయాయి.

ప్రజల సహకారం అవసరం

మొక్కల సంరక్షణకు ప్రజల సహకారం అవసరం. పర్యావరణంలో వృక్షసంపద కీలకం అన్న విషయాన్ని అందరూ గుర్తించాలి. చనిపోయిన మొక్కల స్థానంలో వచ్చే జూన్, జూలై నెలల్లో కొత్తగా నాటుతాం. గతేడాది నాటిన అటవీ జాతులకు చెందిన చనిపోయిన మొక్కలు వర్షాలకు మళ్లీ చిగురిస్తాయి.

– రవికుమార్, డిప్యూటీ రేంజర్, సారంగాపూర్

ఫోన్ ట్యాపింగ్ దోషులను శిక్షించాలి

- బీఆర్‌ఎస్ పెద్దల స్పందనేది?
- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతిరెడ్డి



మాట్లాడుతున్న జలపతిరెడ్డి, పక్కన నాయకులు

మల్లాపూర్: మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లే ఫోన్ ట్యాపింగ్‌కి బాధ్యత వహించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతిరెడ్డి అన్నారు. మంగళవారం మల్లాపూర్‌లోని కాంగ్రెస్ మండల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ట్యాపింగ్‌పై ఇంత రచ్చ జరుగుతున్నా బీఆర్‌ఎస్ పెద్దలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నల్ల బాపురెడ్డి, కడకుంట్ల సాయికుమార్, మామిడి లక్ష్మారెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జీవన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల: కాంగ్రెస్ కోరుట్ల ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులను శిక్షించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం సమావేశమయ్యారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు గంగాధర్ గౌడ్, రాజం, మహిళా అధ్యక్షురాలు కవిత, కౌన్సిలర్లు నాగభూషనం, లక్ష్మీనారాయణ, అన్వర్ ఉన్నారు.

మెట్‌పల్లి: ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఎన్నిక రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ఫోన్ ట్యాపింగ్ వల్లే కోరుట్ల కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఓడిపోయాడని, ఆ పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే సంజయ్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లకు ట్యాపింగ్‌లో హస్తం లేకపోతే ఏసీబీ విచారణకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వాలి

- ప్రొటోకాల్ విస్మరిస్తే సహించేదిలేదు
- మల్లాపూర్ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ కాటిపెల్లి సరోజన



సమావేశంలో ఎంపీపీ సరోజన, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి

మల్లాపూర్: గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రత్యేకాధికారులు ఎంపీటీసీ సభ్యులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అందరినీ కలుపుకొని పని చేయాలని ఎంపీపీ కాటిపెల్లి సరోజన అన్నారు. మంగళవారం మల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. ఎంపీటీసీ సభ్యులకు ప్రొటోకాల్ విస్మరిస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఎంఏ.సత్తార్, అధికారులు పాల్గొన్నారు.

మోసగిస్తే ఫర్టిలైజర్ షాపులు సీజ్ చేస్తాం

- డీఎస్పీ రఘుచందర్



ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న డీఎస్పీ రఘుచందర్

రాయికల్: రైతులను మోసం చేస్తే ఫర్టిలైజర్ షాపులను సీజ్ చేస్తామని జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ హెచ్చరించారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. లైసెన్స్ లేకుండా విత్తనాలు విక్రయిస్తే దుకాణాల నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతీ రైతుకు రశీదులు ఇవ్వాలని సూచించారు. రూరల్ సీఐ ఆరిఫ్ అలీఖాన్, ఎస్సై అజయ్, ఏవో ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

మేడిపల్లి: ఫర్టిలైజర్ దుకాణాదారులు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని మేడిపల్లి ఎస్సై శ్యాంరాజు అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే పీడీయాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. మంగళవారం ఏవో చంద్ర దీపక్‌తో కలిసి మండలంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు.

నకిలీ విత్తనాలపై అవగాహన

కోరుట్ల రూరల్: మండలంలోని మాదాపూర్, కల్లూర్, చిన్నమెట్‌పల్లి, కోరుట్ల మార్కెట్ యార్డులో వ్యవసాయాధికారులు మంగళవారం రైతులకు నకిలీ వత్తనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో నాగమణి, ఏఈవోలు నరేశ్, రాఘవేంద్ర, సంధ్యారాణి, మమత పాల్గొన్నారు.

గడువులోగా సీఎంఆర్ చెల్లించాలి

జగిత్యాల: వానాకాలం 2023–24 సీజన్ సీఎంఆర్ గడువు లోగా చెల్లించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో రారైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. 2021 – 2022 – 2023 సీజన్లకు బకాయిపడిన రైస్‌మిల్లర్లు జూన్ 25లోపు 25శాతం పెనాల్టీతో సివిల్‌సప్లైకు అప్పగించాలని, లేకుంటే డిఫాల్ట్ మిల్లర్ల కింద చర్యలు తీసుకుంటామన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై విచారణ

రాయికల్: పట్టణంలో జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ మంగళవారం విచారణ చేపట్టారు. పట్టణానికి చెందిన కాయితి గంగాధర్ ఇతరుల భూమిని కౌలుకు తీసుకొని, ఈ నెల 20న మట్టి పోయిస్తుండగా వసంత్‌రెడ్డి కులం పేరుతో దూషించాడన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అట్రాసిటీ కేసు నమోదవగా విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు. రామాజీపేటకు చెందిన పాలెపు బాలరాజు 2023లో గ్రామ సమస్యలపై మాట్లాడుతుండగా మోహన్, మల్లారెడ్డి, రాము, విజయ్ కులం పేరుతో దూషించి, బెదిరించారన్నారు. బాధితుడు కోర్టు ద్వారా దరఖాస్తు చేసుకోగా విచారణ జరిపినట్లు తెలిపారు.

టీచర్ల బడిబాట ర్యాలీ

కథలాపూర్: భూషణరావుపేటలో ప్రభుత్వ టీచర్లు మంగళవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. పలువురు విద్యార్థుల అడ్మిషన్ తీసుకున్నారు. ఎంఈవో ఆనందరావు, హెచ్‌ఎంలున్నారు.

భగవద్గీత శిక్షణ

జగిత్యాలటౌన్: జిల్లాకేంద్రంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం గీతా సత్సంగ్, అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవద్గీలోని సంస్కృత పదాలను ఉచ్చరించడంపై శిక్షణ ఇచ్చారు. గీతా సత్సంగ్ ప్రతినిధులు, మాతలు పాల్గొన్నారు.

వీడీ సావర్కర్ జయంతి

జగిత్యాలటౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు వీడీ సావర్కర్ జయంతిని భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల తహసీల్ చౌరస్తాలో జరిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. సమితి జిల్లా అధ్యక్షుడు కాశీనాథం, ఏసీఎస్ రాజు తదితరులున్నారు.

‘ఇంటర్’లో తప్పులపై విచారణ జరపాలి

జగిత్యాల: ఇంటర్ జవాబు పత్రాల వాల్యుయేషన్‌లో తప్పులపై విచారణ జరపాలని ఐఏఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలిక్ డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాలలోని సంఘం కార్యాలయంలో మాట్లాడుతూ.. జవాబు పత్రాలను తప్పుగా దిద్దడం వల్ల వేల మంది విద్యార్థులకు నష్టం జరిగిందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మేలుజాతి ఆంబోతుల వీర్యం సరఫరా

జగిత్యాల: గేదెలు, ఆవుల్లో కృత్రిమ గర్భధారణకు మేలుజాతి ఆంబోతుల వీర్యం సరఫరా చేస్తున్నట్లు వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ పూర్ణచందర్ తెలిపారు. మంగళవారం లక్ష్మీపూర్ పశువైద్య ఉపకేంద్రానికి ద్రవ నత్రజని కంటైనర్‌లో తీసుకువచ్చామన్నారు. ఆంబోతుల వీర్యాన్ని ఉప కేంద్రాల్లో భద్రపరిచి, గ్రామాల్లో ఎదకు వచ్చిన గేదెలు, ఆవుల్లో కృత్రిమ గర్భధారణకు ఉపయోగిస్తామన్నారు. పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

‘గణితం బోధించమనడం సమంజసం కాదు’

జగిత్యాల: సైన్స్ టీచర్లను సైన్స్ పాఠ్యాంశాల బోధనకే పరిమితం చేయాలని బయాలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ కోరారు. మంగళవారం జగిత్యాలలో మాట్లాడారు. భౌతికశాస్త్ర ఉపాధ్యాయులను గణితం బోధించమనడం సమంజసం కాదన్నారు. గణిత శాస్త్ర బోధన వల్ల వారు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలోని తుంగూర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంగళవారం పట్టుకున్నట్లు ఏఎస్సై రవీందర్ తెలిపారు. కొల్వాయికి చెందిన కొత్త గంగాధర్‌పై కేసు నమోదు చేశామన్నారు.

జీవవైవిధ్యం కాపాడుకోవాలి

జగిత్యాల: జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలని, లేకపోతే మానవ మనుగడకే ప్రమాదమని ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ అన్నారు. మంగళవారం మహిళా డిగ్రీ, ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాలల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఆన్‌లైన్ సెమినార్ నిర్వహించారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కన్వీనర్ పడాల తిరుపతి, చంద్రయ్య పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రాయికల్: కిష్టంపేటకు చెందిన కచ్చకాయల జనార్దన్ అనే యువకుడు చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు ఎస్సై అజయ్ తెలిపారు. జనార్దన్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఈనెల 27న ఇంట్లోనే గడ్డిమందు తాగాడన్నారు. బంధువులు చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడని తెలిపారు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ధర్మపురి: నేరెల్ల ఇందారు పోచమ్మ ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఎంపీటీసీ సభ్యుడు రెడ్డవేని సత్యం, వైస్ చైర్మన్లుగా పోతరాజుల లింగారెడ్డి, ఉడుత గంగారాం, ప్రధాన కార్యదర్శులుగా పలిగిరి లచ్చన్న, మామిడిపెల్లి లచ్చన్న, ముఖ్య సలహాదారుగా కాసారపు బాలాగౌడ్, సలహాదారుగా జంగిలి మహేశ్, కోశాధికారిగా జుంజురు అశోక్ ఎన్నికయ్యారు.

భూసారం పెంచితేనే దిగుబడి

జగిత్యాలఅగ్రికల్చర్: భూసారం పెంచితేనే పంటల్లో అధిక దిగుబడి సాధ్యమని వ్యవసాయ కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ ఝాన్సీరాణి అన్నారు. పొలాస వ్యవసాయ కళాశాలలో మంగళవారం షెడ్యూల్డ్ కులాల రైతులకు శిక్షణనిచ్చారు. భూసారం పెంచేందుకు జీవ, సేంద్రియ ఎరువులను వాడాలని తెలిపారు. కార్యక్రమ కో–ఆర్డినేటర్ సుష్మాదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

విత్తనాల ఎంపికలో జాగ్రత్త

సారంగాపూర్: రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ రైతువేదికలో విత్తనాల ఎంపిక, పత్తి పంటలో రకాలు తదితర అంశాలపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రైతులకు పలు సూచనలు చేశారు. ఏఈవో వెంకటేశ్ తదితరులున్నారు.

మున్నూరుకాపుల సంక్షేమానికి బాటలు

సారంగాపూర్: మున్నూరుకాపుల సంక్షేమానికి బాటలు వేయాలని మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు అన్నారు. సారంగాపూర్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడిగా వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా చెట్ల రమణ నియామకంపై హర్షం వ్యక్తం చేశారు. కోల శ్రీనివాస్, ఆకుల రాజిరెడ్డి, తేలు రాజు, బాస మహేశ్, వొడ్నాల జగన్, అత్తినేని నరేష్ తదితరులు ఉన్నారు.

కార్యవర్గ ఎన్నిక సక్రమంగా జరగలేదు

సంఘం జిల్లా అధ్యక్ష, ఇతర కార్యవర్గ ఎన్నికలు సక్రమంగా జరగలేదని మున్నూరు కాపు యువజన సంఘం బీర్‌పూర్ మండల అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్ అన్నారు. గ్రామ, మండల కార్యవర్గాలకు సమాచారం ఇవ్వకుండా ఎన్నిక ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. నాయకులు శేఖర్, మహేష్, నరేష్, సందీప్ తదితరులు ఉన్నారు.

విత్తనాలు అందుబాటులో ఉంచాలి

మల్లాపూర్: విత్తనాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు రోడ్డెక్కాల్సిన దుస్థితి నెలకొందని, ఇదేనా.. కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా చెబుతున్న ప్రజాపాలన అని చిట్టాపూర్, సిరిపూర్ సహకార సంఘాల చైర్మన్లు నేరెళ్ల మోహన్‌రెడ్డి, బద్దం అంజిరెడ్డి విమర్శించారు. మంగళవారం మల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించిందని తెలిపారు. సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతుబంధు నిధులు జూన్ నెలలోనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

ఎన్టీఆర్‌కు నివాళి



నివాళి అర్పిస్తున్న టీడీపీ నాయకులు

రాయికల్: ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత ఎన్టీఆర్ 101వ జయంతిని మంగళవారం రాయికల్ పట్టణంలో నిర్వహించారు. టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ నారాయణ రెడ్డి, నాయకులున్నారు.

జగిత్యాలటౌన్: జగిత్యాల టవర్ సర్కిల్ టీడీపీ నాయకులు మాజీ సీఎం, దివంగత ఎన్టీఆర్ చిత్రపటానికి మంగళవారం నివాళి అర్పించారు. బత్తుల కొండయ్య, కొండ శ్రీధర్, మగ్గిడి గంగాధర్, ఓరుగంటి భార్గవరాం తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: పట్టణంలో మంగళవారం ఎన్టీఆర్ జయంతి నిర్వహించారు. స్థానిక నంది కూడలి వద్ద డాక్టర్ ఉప్పుల రామకిష్టయ్య ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. నాయకులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో టీడీపీ నాయకులు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మంగళవారం పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రవీణ్, నాయకులున్నారు.

తల్లిదండ్రులను పోషించకుంటే జైలు

జగిత్యాల: వయోవృద్ధులను వేధించొద్దని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాలలోని సంఘం కార్యాలయంలో మాట్లాడారు. తల్లిదండ్రులను పోషించకుంటే ఆర్డీవో 3 మాసాలకు పైగా జైలుశిక్ష విధిస్తారని, ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్‌కు ఉందన్నారు. కొడుకులు, కోడళ్లు తనను పోషించకుండా వేధిస్తున్నారని జగిత్యాలకు చెందిన కమలమ్మ ఫిర్యాదు చేయగా వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఉచిత కిడ్నీ వైద్యశిబిరం



జగిత్యాలటౌన్: గొల్లపల్లి సుశీలమ్మ–రాజాగౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని ఏటీఎం ఆస్పత్రిలో మంగళవారం ఉచిత కిడ్నీ వైద్యశిబిరం నిర్వహించారు. 130 పేషెంట్లు హాజరవగా వైద్యపరీక్షలు జరిపారు. వారిలో 12 మందికి ఆపరేషన్ అవసరమని డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ గుర్తించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు.

హనుమాన్ భక్తుల శోభాయాత్ర



పెగడపల్లి: రాజారాంపల్లి గ్రామంలో మంగళవారం హనుమాన్ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. రామలక్ష్మణ జానకీ.. జైబోలో హనుమాన్‌కీ అంటూ నినదించారు. మాజీ ఉప సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, రవీందర్, కనకయ్య, మహేందర్, మల్లారెడ్డి, రాజేందర్‌రెడ్డి, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఇబ్రహీంపట్నం: మండల కేంద్రానికి చెందిన కలాల లక్ష్మి వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందింది. ఆమెకు భర్త ప్రవీణ్, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రవీణ్ స్నేహితులు, 2002–2003 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు మంగళవారం ఆ కుటుంబానికి రూ.43,500 ఆర్థికసాయం అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మల్యాల: ముత్యంపేటలోని కొండగట్టు 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ తెలిపారు. కొండగట్టు, సర్వాపూర్, బల్వంతాపూర్‌లలో సరఫరా ఉండదన్నారు.